# BOTANY - QR CODING (2021 - 2022)

సాక్షి
హైదరాబాద్



## మొక్కలకు క్యూఆర్ కోడ్ ట్యాగింగ్

**చార్మినార్:** ప్రభుత్వ సిటీ కళాశాలలో వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం కళాశాలలోని మొక్కలకు క్యూఆర్ (తక్షణ స్పందన) కోడ్ తయారు చేసి మొక్కలకు క్యూఆర్ ట్యాగింగ్ చేశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని మొక్క సమగ్ర సమాచారాన్ని తెలుసుకోవడానికి ఈ విధానం అందుబాటులో ఉంటుంది. ఈ పరిజ్ఞానంతో వృక్షశాస్త్ర నిపుణులు, అధ్యాపకులే కాకుండా ఎవరైనా మొక్క శాస్త్రీయ నామం, సాధారణ నామం, కుటుంబం, ఆవాసం, ఆకృతి, ఉపయోగాలు, ఔషధ ప్రాముఖ్యతను క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి తెలుసుకోవచ్చని వృక్షశాస్త్ర విభాగం అధ్యక్షులు డాక్టర్ కేఎల్ఎస్ వరప్రసాద్, డాక్టర్ డి.నాగరాజు, డాక్టర్ డి.నర్మద, ఎ.శోభారాణి, డాక్టర్ కె.సుధారాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాల భాస్కర్ పేర్కొన్నారు. ఈ విధానాన్ని విద్యార్థులు, ఔత్సాహకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



**సిటీ కళాశాలలోని మొక్కలకు క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేస్తున్న అధ్యాపకులు**